## క్లుప్తంగా

### అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



కన్నాయిగూడెం: గ్రామాల్లోకి అనుమానితులు వస్తే ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై సురేష్ అన్నారు. మండలంలోని ఐలాపూర్‌లో సిబ్బందితో కలిసి ఎస్సై కార్డన్ సెర్చ్ శనివారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటా సోదాలు నిర్వహించా రు. గ్రామస్తులతో మాట్లాడుతూ.. కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం తెలపాలని సూచించారు. గ్రామంలోని విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు.

### కళాశాలలో చేరండి

ఏటూరునాగారం: ఏటూరునాగారం తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకున్న గిరిజన విద్యార్థినులు స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ శివకల్యాణి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023–24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినులు కళాశాలకు వచ్చి అడ్మిషన్ పొందాలన్నారు. ఇంకా 80 సీట్ల వరకు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

### రేడియం స్టిక్కర్ల ఏర్పాటు



ఏటూరునాగారం: తాడ్వాయి–ఏటూరునాగారం ప్రధాన రోడ్డుపై రోడ్డు ప్రమాదాల నివారించేందుకు రేడియం స్టిక్కర్లను వేస్తున్నట్లు సీఐ రాజు తెలిపారు. శనివారం మండలంలోని ప్రధాన రోడ్డు వెంట ఉన్న చెట్లు, కల్వర్టులు, నేమ్ బోర్డులపై అంటించినట్లు తెలిపారు. వాహనాదారులు రోడ్డు సరిద్దులను చూసుకొని ప్రయాణించాలన్నారు.

### బీఆర్ఎస్‌లోకి మాజీ ఎంపీపీ?

ఏటూరునాగారం: బీఆర్ఎస్‌పార్టీలోకి మాజీ ఎంపీపీ కోనేరు నగేష్ చేరనున్నట్లు సమాచారం. మండల కేంద్రానికి చెందిన కోనేరు నగేష్ 2006లో టీడీపీ నుంచి ఎంపీటీసీగా ఎన్నికై ఎంపీపీగా పదవీ బాధ్యతలను చేపట్టారు. తర్వాత కాంగ్రెస్‌లోకి చేరి అదే పార్టీలో కొనసాగారు. అయితే బీఆర్ఎస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది.

### పేదల సంక్షేమమే ధ్యేయం

టేకుమట్ల(రేగొండ): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం రేగొండ మండలంలోని రేపాకలో మన ఊరు మన రమణన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. గతంలో కంటే నేడు పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

ఏటూరునాగారం: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక రోజు కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో పీఓ మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలానికి 8,280 మొక్కలను కేటాయించగా గ్రామాల వారీగా నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపీడీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఉప సర్పంచ్ కర్ల అరుణ, రేంజ్ అధికారి నరేందర్, ఈజీఎస్ ఏపీఓ అంకూస్ పాల్గొన్నారు.

మండలంలోని గ్రామ పంచాయతీల్లో శనివారం వృక్షార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. జాతీయ జెండాలను మొక్కల వద్ద నాటుతూ జాతీయ వాదాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం, రాంనగర్, షాపెల్లి సర్పంచ్‌లు దొడ్డ కృష్ణ, రమాదేవి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: చెట్లతో గ్రామాల్లో, నగరాల్లో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కాల్వపల్లిలో బడే నాగజ్యోతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవవైవిధ్యానికి రక్షణ కవచం లాంటిది కోటి వక్షార్చన అని అన్నారు. రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచాలనే ఉద్దేశ్యంతో ఒక ఉద్యమంలా కేసీఆర్ హరితహారం పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు తెలిపారు. గత పాలకుల హయాంలో మోడుబారిన ప్రాంతాలను సుభిక్షం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నేడు ఊరూరా మొక్కలు నాటి రక్షిస్తున్నట్లు తెలిపారు. వృక్ష సంపదను పెంచేందుకు గ్రామాల నుంచి మొదలుకుని పట్టణాలు, నగరాలు సైతం పచ్చగా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని సర్పంచ్ చిడం బాబురావు అన్నారు. శనివారం మండలంలోని మేడారం గ్రామపంచాయతీ కార్యాలయ అవరణలో అటవీశాఖ అధికారులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొక్కలు పెంచి ఆరోగ్యవంతమైన తెలంగాణగా మార్చాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్, ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండలంలో అటవీశాఖ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నూగూరు, వీఆర్‌కేపురం, చొక్కాల గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని కాఫెడ్ స్వచ్ఛంద సేవ సంస్థ క్రీడా మైదానంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌కేపురం సర్పంచ్ పూనెం శ్రీదేవి, కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దురాజ్, బీఆర్ఎస్ నాయకులు డర్రా దామోదర్, నాగేశ్వరావు, అధికారులు దేవయ్య, భవాని తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల పరిధిలోని ధర్మవరం, అయ్యవారిపేట గ్రామ పంచాయతీల పరిధిలో శనివారం ప్రజలు మొక్కలను నాటారు. ప్రతీ మొక్కను సంరంక్షించుకుంటామని గ్రామస్తులు తెలిపారు.



ఎస్ఎస్ తాడ్వాయి: మొక్క నాటుతున్న జెడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



ఏటూరునాగారం: మొక్క నాటుతున్న ఐటీడీఏ పీఓ అంకిత్



వాజేడులో..



వెంకటాపురం(కె)లో..



ఏటూరునాగారం: షాపెల్లిలో..



రామన్నగూడెంలో నాటుతున్న సర్పంచ్ కృష్ణ



ఎస్ఎస్ తాడ్వాయిలో..

### బీసీలకు అండగా కాంగ్రెస్



భిక్షపతిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు: బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఏఐసీసీ మహిళ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియమితులైన చింత నిప్పుల భిక్షపతిని శనివారం తన క్యాంప్ కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు చాంద్ పాషా, సారయ్య, ఎంపీపీ విజయ రూప్ సింగ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నల్లెల భరత్ కుమార్, జక్కుల రేవంత్, శంకరయ్య, గంది శ్రీను, శ్యామ్ , అజ్జు ఉన్నారు.

**ఆర్థిక సాయం**



ఆర్థిక సాయం చేస్తున్న సీతక్క

ములుగు రూరల్: మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన ఒద్దుల రాజేందర్, మేడిశెట్టి రాకేష్, మాజీ సర్పంచ్ జంజిరాల దేవయ్య భార్య బతుకమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే సీతక్క శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నల్లెల్ల భరత్‌కుమార్, శంకరయ్య, అజ్జు, నాగరాజు, అశోక్, రాజన్న, చుంచు రవి తదితరులు ఉన్నారు.

# ఏఎన్ఎంల డిమాండ్లు నెరవేర్చాలి



మాట్లాడుతున్న బొట్ల కార్తీక్

ములుగు రూరల్: రెండవ ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి బీఎస్పీ రాష్ట్ర నాయకుడు బొట్ల కార్తీక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో రెండవ ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో 16 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న ఏఎన్ఎంలను పర్మనెంట్ చేయాలని అన్నారు. రెండవ ఏఎన్ఎంల నియమకానికి నోటిఫికేషన్ విడుదల చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసులాది ముఖేష్, అన్నం మోహన్‌కుమార్ , కోకిల అజయ్, జన్ను నవీన్, శ్రీకాంత్, ప్రభు, కిరణ్ పాల్గొన్నారు.

# ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఏటూరునాగారం: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సంధ్యారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు పోలింగ్ బూత్‌ల వద్ద ఉన్న ఓటరు నమోదు స్పెషల్‌డ్రైవ్‌ను ఆమె పరిశీలించారు. నూతనంగా ఓటరు నమోదు ప్రక్రియ ఎలా సాగుతుందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటరు నమోదు కోసం మండలంలోని పోలింగ్ బూత్‌ల వద్ద స్పెషల్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే సెప్టెంబర్ 19లోపు తెలుపవచ్చు అన్నారు. నేడు(ఆదివారం) కూడా స్పెషల్ డ్రైవ్ ఉంటుందని, అలాగే సెప్టెంబర్ 3, 4న కూడా పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌ఓలు ఉంటారన్నారు. జాబితాలో పేరు లేకున్న, పేరు తప్పు ఉన్నా, ఆధార్ కార్డు లింక్, డబుల్ ఓటర్లు ఉన్నా కూడా సరిచేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ శంకర్, బీఎల్‌ఓలు తరంగిణి, శ్రీలత, లలిత, సరోజ, లలితకుమారి పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ అద్దూరి బాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఉన్నది లేనిది పరిశీలించారు. ఎంపీఓ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బూత్ లెవల్ అధికారులు కల్యాణి, రాజేశ్వరి ఉన్నారు.

### మహిళలపై దాడులకు బాధ్యత వహించాలి



ఆందోళన చేస్తున్న మహిళలు

వాజేడు: మహిళలపై జరుగుతున్న దాడులకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బచ్చలి సౌమ్య డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళలతో కలిసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మణిపూర్‌లో మహిళలపై జరిగిన దాడులను అరికట్టడంతో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. అందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటన మరిచిపోక ముందే గుజరాత్ సంఘటన వెలుగు చూసిందన్నారు. ఈ ఆందోళనలో రమాదేవి, కుమారి, లలిత, సీత, భూలక్ష్మి తదితరులు ఉన్నారు.

### వితరణ

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని పాత మార్కెట్ సెంటర్‌లోని గణపతి మండపం ఆధునికీకరణకు హైకోర్టు న్యాయవాది, వెంకటాపురం వాసి పిట్టా శ్రీనివాసరెడ్డి 30 వేల రూపాయలను అందజేశారు. అతడి తాత–నానమ్మ అట్టా అప్పలస్వామి, అప్పాయమ్మ జ్ఞాపకార్థం ఆలయ కమిటీకి అందజేయనున్నట్లు తెలిపారు. గతంలో సైతం మండప అభివృద్ధికి రేకుల షెడ్ నిర్మాణం కోసం వితరణ చేసినట్లు పేర్కొన్నారు.

# మెడికల్ విద్యార్థికి ఆర్థికసాయం



ఏటూరునాగారం: నగదు అందజేస్తున్న సీఐ రాజు



చైతన్య యూత్ ఆధ్వర్యంలో..

**సాక్షి స్పందన**

ఏటూరునాగారం: మంగపేట మండలం తిమ్మంపేటకు చెందిన కావిరి వరప్రసాద్ జగిత్యాలలో మెడికల్ సీటు సాధించాడు. దీంతో అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి ఇబ్బందులు పడుతుండటంతో 'సాక్షి'లో ఇటీవల 'మెడికల్ సీట్లు సాధించిన పేద విద్యార్థులు' అనే శీర్షికన ప్రచురితమైంది. దీంతో దాతలు స్పందించి శనివారం చేయూతనందించారు. మండల కేంద్రంలో బ్లడ్ డోనర్స్, ముప్పనపల్లి సహాయ నిధి ద్వారా సీఐ మండల రాజు చేతుల మీదుగా నగదును అందజేశారు. బ్లడ్ డోనర్స్ ద్వారా రూ.20వేల నగదు, కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి సహాయ నిధి నుంచి రూ.25వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పనపల్లి సహాయ నిధి సభ్యులు అబ్బు సతీష్, చిదరి సుమన్, సుగ్గుల సమ్మయ్య, దాసరి నర్సింగరావు, తిప్పనపల్లి కిరణ్, తిప్పనపల్లి విజయ్, రాజు, ప్రశాంత్, బ్లడ్ డోనర్స్ సభ్యులు వహీద్, సంతోష్, అజహర్, బీఆర్ఎస్ నాయకుడు పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బ్లడ్ డోనర్స్ ద్వారా మండలంలోని రాయబంధం గొత్తికోయగూడేనికి చెందిన సోడి రమేష్ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం, రొయ్యూర్‌కు చెందిన డయాలసిస్ వ్యాధిగ్రస్తుడు సుదారి సమ్మయ్యకు రూ.5 వేలు ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు సీఐ చేతుల మీదుగా అందజేశారు.

**చైతన్య యూత్ ఆధ్వర్యంలో..**

మెడికల్ సీటు సాధించిన కావిరి వరప్రసాద్ అడ్మిషన్ కోసం చైతన్య యువజన సంఘం ద్వారా శనివారం మండల కేంద్రంలో యూత్ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, సభ్యులు రూ.29,200ల నగదును విద్యార్థికి అందజేశారు. అనంతరం పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ చైతన్య యూత్ గ్రూపులో సమాచారం ఇవ్వగా ఆన్‌లైన్‌ద్వారా ఇచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సాక్షి పత్రికలో వరప్రసాద్ కథనం రావడంతో పలువురికి పోస్ట్ చేయడం వల్ల నగదు అతడి ఖాతాలోకి వెళ్లిందని శ్రీనివాస్ తెలిపారు. శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, పిట్టల శివకుమార్, అజహర్ పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మంగపేట మండలం తిమ్మంపేటకు చెందిన కావిరి వరప్రసాద్‌కు గుర్రేవుల సభ్యులు గ్రామం వద్ద రూ.10,800ల ఆర్థిక సాయం అందజేశారు. దీంతో వారికి వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రమేష్, తరుణ్, దుర్గప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



ములుగు రూరల్: తహసీల్దార్ కార్యాలయ అధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశ కార్యకర్తలు



ఎస్ఎస్ తాడ్వాయిలో..



వెంకటాపురం(కె)లో..




ఏటూరునాగారం: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, ఆశ కార్యకర్తలు



వాజేడులో..

ములుగు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు అందించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయ అధికారి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు భారీగా వేతనాలు అందిస్తున్నామని చెబుతూ ఆచరణలో పారితోషికాలే ఇస్తుందని తెలిపారు. ఆశ కార్యకర్తలు రజిత, రమణకాంత, రేణుక, కవిత, సమ్మక్క, విజయ, శ్రావణి, రమాదేవి పాల్గొన్నారు.

ఏటూరునాగారం: ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి. దావూద్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ నాయకులు ఆశ కార్యకర్తలతో కలిసి శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సంధ్యారాణికి అందజేశారు. అనంతరం దావూద్ మాట్లాడుతూ కరోనా కాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసి ప్రపంచ ఆరోగ్య సంస్థ అభినందించేలా సేవలందించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొగ్గం సరిత, పి.మాధవి, ఎండి.కాసింబి, ఎం.వినోద, డి.రాజ్యలక్ష్మి, జి. సాంబలక్ష్మిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి శ్రీను అన్నారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మహేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు కట్ల నర్సింహచారి, రాగమణి, ఉష, గంగాభవాని, పూర్ణ, అంజలి తదితరులు ఉన్నారు.

వాజేడు: ఆశ కార్యకర్తలకు నెలకు రూ.18,000 వేతనం ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఆశ కార్యకర్తలతో కలిసి ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. దేవి, జ్యోతి, సరిత, సత్యవతి, నాగమణి తదితరులు ఉన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆశవర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు జాటోత్ రాధ అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబుకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ధనిక రాష్ట్రం బంగారు తెలంగాణలో కనీసం ప్రమాద భీమా సౌకర్యం పొందలేని దౌర్భాగ్య పరిస్థితి ఆశవర్కర్లది అన్నారు. మధురాణి, పుష్ప, సులోచన, నాగమణి, కవిత, మాధవి, రజిత, సుధ, జాన్సీ, రాణి పాల్గొన్నారు.

### ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి



వినతి ఇస్తున్న వీఓబీ శ్రీనివాస్

ఏటూరునాగారం: ఆర్టీసీ బస్సుల్లో ప్రతి ఒక్కరూ ప్రయాణించి వారు కల్పించే సౌకర్యాలు, సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఈసం రామ్మూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఏటూరునాగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలేజ్ బస్సు ఆఫీసర్(వీఓబీ) చల్లా శ్రీనివాస్ ఆర్టీసీ కల్పిస్తున్న సేవలను ప్రజలకు వివరించాలని సర్పంచ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. టీఎస్ ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు అందిస్తున్న సేవలు విద్యార్థులకు బస్సు పాస్‌లు, బీఓఎసీ, పీహెచ్‌సీ, టీ9 టికెట్స్ ఇలా పలు ప్రయోజనాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆర్టీసీలోనే సురక్షితమైన ప్రయాణం ఉంటుందన్నారు. అలాగే ఆర్టీసీ సేవలపై గ్రామంలో దప్పు చాటింపు వేయిస్తామని సర్పంచ్ తెలిపారు.

### వరద బాధితులకు చేయూత



వంట పాత్రలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఏటూరునాగారం: ఉమ్మడి వరంగల్ జిల్లా గిరిజన సంక్షేమశాఖ(ఐటీడీఏ) ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మండలంలోని కొండాయి, మల్యాల, దొడ్ల వరద బాధితులకు శనివారం రూ.3.5లక్షల విలువ చేసే వంట సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఏసీ స్టేట్ చైర్మన్ లింగాల శ్రీరాములు మాట్లాడుతూ.. వరద బాధితులకు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులంతా కలిసి కావాల్సిన సామగ్రిని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ స్థాయి చైర్మన్ కె.శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ చెంచయ్య, కో చైర్మన్ రవి, హెడ్మాస్టర్లు నాగేశ్వర్‌రావు, కల్తి శ్రీనివాస్, ఏసీఎంఓ రవీందర్, గాంగు, సాయిబాబా, రేవతి, సారంగపాణి, పులసం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.